# ప్రజాజ్యోతి

## కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

శుక్రవారం 19 జూన్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10


# పవన్ కళ్యాణ్ వెనుక బి జెపి హస్తం

## – టి ఆర్ ఎస్ అధ్యక్షురాలు కవిత




కరీంనగర్ టౌన్, జూన్ 18( ప్రజాజ్యోతి ) తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు--సాధన రౌండ్ టేబుల్ సమావేశం ముగింపు సందర్భంగా టీఆర్ఎస్ చీఫ్ కవిత బీజేపీ, పవన్ కళ్యాణ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణలో బీజేపీ నేరుగా బలపడలేక పవన్ కళ్యాణ్‌ను ముందుకు తెస్తోందని




# సచివాలయం ముట్టడికి జర్నలిస్టుల యత్నం

## అడ్డుకున్న పోలీసులు గన్ పార్కు వద్ద అరెస్టులు

వేములవాడ,జూన్,18:ప్రజాజ్యోతి. రాష్ట్ర ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా,తమ డిమాండ్ల సాధనకై గురువారం జర్నలి స్టులు "ఛలో హైదరాబాద్"కార్యక్రమం నిర్వహించారు. గన్ పార్క్ నుంచి సచివాలయం ముట్టడికి బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేష న్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో హైదరాబాద్" పిలువు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టుల గన్ పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలు పెట్టి నివాళు లర్పించారు.అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్బం గా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పన్నెండేళ్ళుగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించ కుండా పాలకులు వివక్ష చూపుతున్నారని విమర్శించారు .తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన జర్నలిస్టులను పాలకులు చిన్నచూపు

# గుడిసెలు లేని గ్రామాలే సర్కారు లక్ష్యం

## – ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**తిమ్మాపూర్, జూన్ 18 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్,మానకొండూర్,గన్నేరువరం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధాదారులకు మంజూరు పత్రాలను ఆయన అందజేశారు.ఈసందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో పూరి గుడిసెలు, శిథిలావస్థలో ఉన్న నివాసాలు లేకుండా పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా ఇళ్ల మంజూరు జరుగుతోందని, లబ్ధిదారులు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు.పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్షకు తావు లేదని, అందరినీ అక్కున చేర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఇ

# 52సార్లు రక్త దానం చేసిన వంగా గిరిధర్ రెడ్డి.....

ఎల్లారెడ్డిపేట జూన్ 18 (ప్రజా జ్యోతి) ఎల్లా రెడ్డి పేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీని యర్ నాయకులు వంగా గిరిధర్ రెడ్డి తన కుమా రుడు రోషన్ రెడ్డి 12వ జన్మదిన సందర్భం




# ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

## – 2 అక్రమ ఇసుక డంపులు సీజ్
## – 50 ట్రాక్టర్ల లోడుల ఇసుక స్వాధీనం



# ప్రభుత్వ భూముల అక్రమ కబ్జాలు

**– చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు వినతి పత్రం**



కొనరావుపేట, జూన్.18(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో ప్రభుత్వ భూములు అక్రమ కబ్జాలపై అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ బిగుల్ల బాబు, డిమాండ్ చేశారు. గురువారం రోజున కొనరావుపేట మండల కేంద్రంలో తహసిల్దార్ వరలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని సర్వేనెంబర్ 12 లో ఉన్న ప్రభుత్వ గుట్ట భూమి వరి ధాన్య కొనుగోలు కేంద్రానికి సమీపంలో ఉండగా ఆ భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కబ్జా కారణంగా వరి ధాన్య కొనుగోలు కేంద్రం అభివృద్ధి పనులు జరగకుండా అడ్డంకులు ఏర్పడుతున్నాయని దీనితో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా గ్రామ శివారులోని మల్లారెడ్డి కుంట కట్ట కింది భాగంలో గల సర్వే నంబర్ 122 లో 14 గుంటల భూమిని అక్రమంగా పట్టా చేసుకొని సమీపంలోని మరింత ప్రభుత్వ భూమి ఆక్రమించినట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. దీనిపై అధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపి అక్రమం గా పొందిన పట్టాలను రద్దుచేసి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తికి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష

గంభీరావుపేట జూన్ 18 (ప్రజా జ్యోతి); గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన (పోక్సో) కేసులో నిందుతుడికి 04 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2000/-రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ గురువారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన శివరాత్రి శ్రీనివాస్ అనే వ్యక్తి మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అట్టి విషయం లో బాధితురాలి తల్లి ఫిర్యాదు మెరకు గంభీరావుపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అప్పటి గంభీరావుపేట ఎస్ఐ మహేష్ దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్ కి తరలించిన అనంతరం కోర్టులో చార్జిషీట్ ఫైల్ చెయడం జరిగింధి.కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 08 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్ వాదించగా,శాస్త్రీయ ఆధారాలు,సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన శివరాత్రి శ్రీనివాస్ కి గా4 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2000/-జరిమాన విధించారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని,శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈకేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, అప్పటి ఎస్ఐ మహేష్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్,గంభీరావుపేట ఎస్.ఐ శ్రీకాంత్,కోర్టు మానిటరిశగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు,కోర్టు కానిస్టేబుల్ శంకర్ , శ్రీనివాస్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## పెద్ద లింగాపూర్ లో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందజేత



ఇల్లంతకుంట జూన్ 18 (ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ జెడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో గురువారం రోజు విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిది సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య చేతుల మీదుగా పుస్తకాలను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్నటువంటి అవకాశాలు అన్నిటిని చక్కగా వినియోగించుకొని ,మంచిగా చదువుకొని ఊరికి, కన్న తల్లిదండ్రులకి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని, తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి , మాట్లాడుతూ నిరంతరం ప్రణాళిక బద్ధంగా,క్రమశిక్షణ తో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొట్టె రజిత ఉప సర్పంచ్ ఎలవేని రమేష్ , వార్డ్ మెంబర్ బండారి రాణి , గ్రామ పెద్దలు గన్నేరు నరసయ్య బండారి రవి ,సీనియర్ ఉపాధ్యాయులు కొమ్ము రమేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొనడం

## బాధిత కుటుంబాలను పరామర్శ

**– బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి.**



కోనరావుపేట, జూన్.18(ప్రజా జ్యోతి) కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామ బిఆర్ఎస్ నాయకులు దాది మల్లేశం తండ్రి విఠల్ ,మరియు మామిడిపెల్లి గ్రామంలో కుక్క కాటుతో మృతి చెందిన లోకుర్తి నిశాంతు, కుటుంబాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతని వెంట గ్రామ శాఖ అధ్యక్షులు వారాల మల్లేశం, గ్రామ సర్పంచ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచ్ గంగారాం, వార్డు సభ్యులు మాధవి, సాయి గౌడ్ ,స్వప్న, దేవరాజు, ప్రణయ్ ,బంటి ,గణేష్, కమలాకర్, గ్రామ అధ్యక్షులు మల్లగౌడ్, రవి, శ్రీనివాస్ రెడ్డి ,సంతోష్, లక్ష్మణ్ ,నాగరాజు ,శ్రీనివాస్, రాములు, శ్రీనివాస్ , తదితరులు ఉన్నారు.



# ప్రజాపాలనలోప్రజాసమస్యలకు తక్షణ పరిష్కారం

**– ప్రజాసమస్యలపైతక్షణస్పందన.. 24 గంటల్లోనే వాటర్ ప్లాంట్‌కు మోక్షం**



వేములవాడ,జూన్,18:ప్రజాజ్యోతి. ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో ?11వ వార్డులో శుద్ధజల కేంద్రం వినియోగంలోకి వేములవాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ప్రజల తాగునీటి కష్టాలకు ఎట్టకేలకు విముక్తి లభించింది. గత కొంతకాలంగా పూర్తిగా నిరుపయోగంగా మారిన స్థానిక శుద్ధజల కేంద్రాన్ని (వాటర్ ప్లాంట్) మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన పునః ప్రారంభించారు. మరమ్మతులు పూర్తయిన ఈ ప్లాంట్‌ను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్‌తో కలిసి గురువారం ప్రజలకు వినియోగంలోకి తీసుకువచ్చారు. అయితే ?ఇటీవల నిర్వహించిన ‘ప్రజా పాలన – పట్టణ ప్రణాళిక’ వార్డు సభలో స్థానికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక తాగునీటి ఎద్దడి, అంతర్గత రహదారుల దుస్థితిని కౌన్సిలర్, వార్డు నాయకులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే.. క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో బుధవారం మున్సిపల్ అధికారులతో కలిసి వార్డులో పర్యటించిన చైర్మన్ పుల్కం రాజు, మూలనపడ్డ ప్లాంట్‌ను పరిశీలించి కేవలం 24 గంటల్లోనే మరమ్మతులు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగానే ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు శ్రమిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే పనులను పూర్తి చేసిన మున్సిపల్ సిబ్బందిని ఆయన అభినందించారు. వార్డు సభలో విన్నవించిన సమస్యపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపడం, చైర్మన్ వెంటనే స్పందించి నిన్న పరిశీలించి, నేడు ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం పట్ల వార్డు మహిళలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు పీర్ మొహమ్మద్, వార్డు నాయకులు, మున్సిపల్ అధికారులు మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## దుమాల అక్షర అభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ శరవిందు



**ఎల్లారెడ్డిపేట జూన్ 18 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండలంలోని దోమల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శరవింద్ ,ఉప సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యు లు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విద్యార్థుల విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రం, మౌలానా, సతీష్ విమల, సుశ్మిత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దివ్యంగా పిల్లల అభివృద్ధిలో భవిత కేంద్రాల పాత్ర చాలా కీలకం




**తిమ్మాపూర్, జూన్ 18 ( ప్రజాజ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామం లో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట సహిత విద్య దినోత్సవం సందర్భంగా భవితా కేంద్రంలో దివ్యాంగ పిల్లలను కొత్తగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం ఎల్ ఎమ్ డి కాలనీలో ఐ ఇ ఆర్ పి లో నమోదు చేయించారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సామినోజ్ మాట్లాడుతూ దివ్యంగా పిల్లల అభివృద్ధిలో భవిత కేంద్రాల పాత్ర చాలా విలువైనది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, ముంతాజ్ ఫాతిమా,బన్సీలాల్,జహీదా బేగం,విజయ దేవి,శారద,ఐ ఈ ఆర్ పి రాపర్తి గణేష్, సీ ఆర్ పి శ్రీనివాస్,దివ్యాంగ పిల్లల,తల్లిదండ్రులు పాల్గొన్నారని తిమ్మాపూర్ మండల విద్యాధికారి శ్రీనివాస్ ప్రకటనలో తెలియజేశారు.

### 52సార్లు రక్త దానం చేసిన వంగా గిరిధర్ రెడ్డి.....




**ఎల్లారెడ్డిపేట జూన్ 18 (ప్రజా జ్యోతి)** ఎలా ల్లరెడి పేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీని యర్ నాయకులు వంగా గిరిధర్ రెడ్డి తన కుమా రుడు రోషన్ రెడ్డి 12వ జన్మదిన సందర్భంగా 52వ సార్లు, ఎన్ మనమ్మ కు లకుడారం చెందిన మహిళకు అ త్య వసర రక్తం అవసరం ఉండడం చేత రక్త దానం చేసి సప యాన్ని చాటుకున్నాడు .ప్రతి మనిషి రక్త దానం చేసి ప్రాణాపాయెపద్నుంచి కాపాడవచ్చునని అందరూ రక్తని దానం చేసి మళ్లీ పునరుత్పత్తి జరుగుతుందని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాల్సిన అవసరం ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గుడిసెలు లేని గ్రామాలే సర్కారు లక్ష్యం

**– ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**తిమ్మాపూర్, జూన్ 18 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్,మానకొండూర్,గన్నేరువరం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధాదారులకు మంజూరు పత్రాలను ఆయన అందజేశారు.ఈసందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో పూరి గుడిసెలు, శిథిలావస్థలో ఉన్న నివాసాలు లేకుండా పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా ఇళ్ల మంజూరు జరుగుతోందని, లబ్ధిదారులు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు.పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్షకు తావు లేదని, అందరినీ అక్కున చేర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత,ఆత్మవిశ్వాసం, సామాజిక గౌరవాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో కొందరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం లేదని, ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేమని తప్పుకుంటే వాటిని అర్హులైన మిగితా వారికి మంజూరు చేస్తామన్నారు. ఈ మూడు మండలాల్లో మొదటి విడుతలో మంజూరై ఇళ్ల నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులను తొలగిస్తూ మిగితా అర్హులకు ఇప్పుడు ఇస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. త్వరలోనే రెండో విడుత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా వెల్లడవుతుందని ఆయన చెప్పారు. ఇళ్లు రాలేదని ఎవరూ చింతించవద్దని, అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్, గన్నేరువరం, మానకొండూర్ ఎంపీడీవోలు మల్హోత్రా, శ్రీనివాస్ రెడ్డి, వీవీ వరలక్ష్మి, తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్, బొడ్డు సునిల్,మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు,మహాత్మనగర్ సర్పంచ్ పొన్నాల సంపత్,ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి,గూడా కమలాకర్,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి,మాతంగి అనిల్, బుర్ర తిరుపతి గౌడ్, బందెల మహేందర్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు,పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బదనకల్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిపో అధికారులకు వినతి

**– సానుకూలంగా స్పందించిన సిరిసిల్ల, సిద్దిపేట డిపో**
**– అధికారులు –– త్వరలోనే బస్సు సేవలు ప్రారంభం**





**ముస్తాబాద్, జూన్ 18 ( ప్రజా జ్యోతి):** బదనకల్ గ్రామానికి సిరిసిల్ల, సిద్దిపేట ప్రాంతాలకు వెళ్లే శ్రామికులు, వివిధ గ్రామాల నుండి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, అలాగే సిద్దిపేటలో ఇంటర్, డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం గ్రామానికి నిత్య బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ బదనకల్ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, వార్డు సభ్యుడు తుపాకుల యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షురాలు చిగురు ప్రవళికలు సిరిసిల్ల డిపో మేనేజర్ మరియు సిద్దిపేట డిపో ఇన్‌చార్జ్ మేడంను కలిసి వినతిపత్రం సమర్పించారు.గ్రామ ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను వివరించి, ప్రతిరోజూ బస్సు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీనిపై స్పందించిన డిపో అధికారులు గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి త్వరలోనే బదనకల్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన సిరిసిల్ల డిపో మేనేజర్ కి, సిద్దిపేట డిపో ఇన్‌చార్జ్ మేడం కి గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే సిరిసిల్ల, సిద్దిపేట డిపోల నుంచి బదనకల్ గ్రామానికి బస్సు సేవలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### మున్నూరు కాపు మండల కన్వీనర్‌గా గొట్టం మహేష్

**సుల్తానాబాద్, జూన్ 18 (ప్రజా జ్యోతి):** తెలంగాణ మున్నూరు కాపు సంఘం సుల్తానాబాద్ మండల కన్వీనర్‌గా పట్టణానికి చెందిన గొట్టం మహేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కన్వీనర్ పెంట రాజేష్ గురువారం ఆయనకు నియామక పత్రాన్ని అందజ ేశారు.ఈ సందర్భంగా గొట్టం మహేష్ మాట్లాడుతూ మండలంలో మున్నూరు కాపు సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానన్నారు.తనను మండల కన్వీ ర్‌గా నియమించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకంతో మండలంలోని మున్నూరు కాపు సంఘం కార్యకలాపాలు మరింత చురుకుగా సాగుతాయని సంఘ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# సచివాలయం ముట్టడికి జర్నలిస్టుల యత్నం

## –అడ్డుకున్న పోలీసులు గన్ పార్కు వద్ద అరెస్టులు



**వేములవాడ,జూన్.18:ప్రజాజ్యోతి.** రాష్ట్ర ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా,తమ డిమాండ్ల సాధనకై గురువారం జర్నలిస్టులు "ఛలో హైదరాబాద్"కార్యక్రమం నిర్వహించారు. గన్ పార్క్ నుంచి సచివాలయం ముట్టడికి బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో హైదరాబాద్" పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టుల గన్ పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలు పెట్టి నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పన్నెండేళ్ళుగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించ కుండా పాలకులు వివక్ష చూపుతున్నారని విమర్శించారు .తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన జర్నలిస్టులను పాలకులు చిన్నచూపు చూడడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మొండి చేయి చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణలో అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అడ్వ రైజ్మెంట్స్ బిల్స్ ఇవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇవ్వాలని, గ్రేటర్ హైదరాబాద్ తో సహా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో రెగ్యులారిటీ ఉన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని,జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఉచిత విద్యను అందించాలని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి జర్నలిస్టుకు ఉచిత బీమా పథకం ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు పెన్షన్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూ.100 కోట్లు కేటాయించాలని, జర్నలిస్టుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన అనేక మంది జర్నలిస్టులు పాల్గొని ప్లకార్డులతో నినదించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పంజాగుట్ట పోలీస్ స్టేషన్,ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చకపోతే రాబోయే కాలంలో గత ప్రభుత్వాని పట్టిన గతే ఈ ప్రజా ప్రభుత్వానికీ పడుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో–కన్వీనర్లు బండి విజయ్ కుమార్, యాదగిరి, కుడితాడు బాపురావు, తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిర్రా శ్రీనివాస్, దామెర జగదీశ్వర్ గుప్తా, కే. పాండురంగారావు, పద్మనా భరావు, సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి కుమార్, కో–కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, సంతోష్ కుమార్, ఎం.రవికుమార్, సుభాష్, రేగటి వెంకన్న, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, మహబూబ్ నగర్ జిల్లా కార్యాధ్యక్షుడు గండీటి నర్సింహా, కార్యదర్శి గోపాల్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మధు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరిప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, పాలడుగు సురేందర్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దూమర్ల బాస్కర్, రంగారెడ్డి జిల్లా నాయకులు అశోక్ కుమార్ గౌడ్, పర్వతాలు, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం,గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# వొడితల ప్రణవ్ పరామర్శ



**వీణవంక, జూన్ 18 (ప్రజాజ్యోతి )** హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు, అలాగే వీణవంక గ్రామ శాఖ అధ్యక్షుడి కుటుంబాలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరావర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పి ఓదార్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ కుటుంబాలకు అండగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు.అనంతరం కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న వొడితల ప్రణవ్, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలి స్థలం కబ్జా చేసి అక్రమపత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ .. లబోదిబో మంటున్న స్థలం బాధితులు



**గంభీరావుపేట జూన్ 18 ( ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని 9వ వార్డులో సకినాల రాములు తండ్రి ఆగయ్య 1989 సంవత్సరంలో 140 గజాల కాళీ స్థలాన్ని కొనుగోలు చేయగా, అప్పటినుండి ఆ ఖాళీ స్థలం నిర్వీర్యంగా ఉండడంతో కొందరు వ్యక్తులు ఆ స్థలంపై కన్నేసి, అక్రమ ధ్రువపత్రాలు సృష్టించి, సంబంధిత అధికారులచే సబ్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, బాధితులు ఆరోపిస్తున్నారు. సకినాల రాములు కోడండ్లకు విషయం తెలియగానే గంభీరావుపేటకువచ్చి మా స్థలం ఇంకొకరికి ఎలా రిజిస్ట్రేషన్ అవుతుందని తెలుసుకోగా ఖాళీ స్థలం పక్కనున్న ఇంటిని వాసి వ్యక్తి ఇంటి ఖాళీ స్థలం నాదే అని వేరే అతనికి రిజిస్ట్రేషన్ చెయ్యగా బాధితులు మా స్థలాన్ని వేరే వారికి రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని, ఆరోపిస్తూ దీనికి సంబంధించిన నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై దీనికి సహకరించిన వ్యక్తులపైన కూడా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.

## మహాత్మనగర్ లోని 4వ వార్డులో డ్రైనేజీ పనులకు భూమి పూజ



**తిమ్మాపూర్,జూన్ 18 ( ప్రజాజ్యోతి ):–** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామ పంచాయితీ లోని నాలుగవ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులకు గురువారం భూమి పూజ చేయడం జరిగింది చాలా కాలం నిరీక్షనకుతో ముగింపు దొరికింది అని సర్పంచ్ అలాగే పాలకవర్గానికి ప్రజలు కృతజ్ఞతలు తెలి యజేసి హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నాల సంపత్ ఉపసర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, వార్డు సభ్యులు నేదునూరి గంగారాజం,ఎడ్ల అర్జున అంజిరెడ్డి, బోయిని వెంకటేష్, గూడ కమలకర్,పొన్నాల తిరుపతి, మా జీ ఎంపిపి కుంట రాజేందర్ రెడ్డి,స్థానికులు కన్నం అనిల్, గట్టు కార్తిక్ బాబు,చెట్టి మల్లయ్య, పత్తి రామచంద్రారెడ్డి,దైవాల శ్రీకాంత్,రాచకొండ మహేందర్,కొంపెల్లి హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనానికి 10 లక్షల నిధులు మంజూరు

**– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాదినేని బాలరాజు.**

**కొనరావుపేట, జూన్.18(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామంలో మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు బాదినేని బాలరాజు, తెలిపారు. ఈ నిధులతో భవన నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని. భవన నిర్మాణం పూర్తయితే మహిళా సంఘాల సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు మరియు ఇతర సామాజిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

### - 2 అక్రమ ఇసుక డంపులు సీజ్
### - 50 ట్రాక్టర్ల లోడుల ఇసుక స్వాధీనం



కరీంనగర్ క్రైం,జూన్ 18,ప్రజాజ్యోతి: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు,రవాణా,నిల్వలను అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు గురువారం కొత్తపల్లి మండలంలోని కాజీపూర్ గ్రామ పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన రెండు భారీ ఇసుక డంపులను గుర్తించి సీజ్ చేశారు.సీజ్ చేసిన డంపుల్లో సుమారు 50 ట్రాక్టర్ల లోడుల ఇసుక ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు.స్వాధీనం చేసుకున్న ఇసుక నిల్వలను తదుపరి చట్టపరమైన చర్యల కోసం కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తవ్వడం,నిల్వ చేయడం,రవాణా చేయడం వంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు.అక్రమ ఇసుక మాఫియాపై జిల్లా వ్యాప్తంగా నిరంతర నిఘా కొనసాగుతుందని,నిబంధనలు ఉల్లంఘించే వారిపై మైనింగ్ చట్టాలు ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కోరుట్ల పేటలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్పీ మహేష్ బి గీతే



ఎల్లారెడ్డిపేట జూన్ 18( ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండలంలోని కోరుట్ల పేట గ్రామంలో డ్రగ్ రహిత సమాజ నిర్మాణానికి నేను సైతం కార్యక్రమంలో వ్యాపారస్తులు ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గతే అనంతరం ప్రజలను ఉద్దేశించి కోరుట్ల పేటలో మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని రాంగ్ రూట్లో ప్రయాణించవద్దని రోడ్డు నియమ నియమాలన పాటించడం ద్వారా ప్రమాదాలు గణనీయంగా తగ్గించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాగేంద్ర చారి, సిఐ వెంకటేష్, ఎస్సై రాహుల్ రెడ్డి గ్రామ సర్పంచ్ జ్యోతి ప్రజలు పాల్గొన్నారు.

# 15వార్డ్,లాలపల్లిలోబోనాలపండగఏర్పాట్లు..

### -దగ్గరుండిపనులుపర్యవేక్షించినమున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,జూన్,18:ప్రజాజ్యోతి. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు లాలపల్లిలో బోనాల పండుగను పురస్కరించుకుని మున్సిపల్ సిబ్బంది రహదారి నిర్వహణ పనులను ముమ్మరం చేసింది. పండుగకు వచ్చే భక్తులు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డులోని ప్రధాన రహదారులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా రైతులు, భక్తులు నిత్యం రాకపోకలు సాగించే వ్యవసాయ క్షేత్రాల దారి, పొలాల కాడికి వెళ్లే రహదారి మరియు స్థానిక పోచమ్మ దేవాలయానికి వెళ్లే మార్గంలో ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను జెసిబి సహాయంతో తొలగింపజేశారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి రహదారులను పూర్తిగా శుభ్రం చేశారు. ఈ పనులన్నింటినీ వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేస్తూ దగ్గరుండి పర్యవేక్షించారు. పనుల పర్యవేక్షణ అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను లాలపల్లి



ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని, ఈ తరుణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోచమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే భక్తులతో పాటు, పొలాల బాటల్లో నడిచే రైతులకు చెట్ల కొమ్మలు అడ్డంగా మారి ఇబ్బందిగా మారిన విషయం తమ దృష్టికి వచ్చిందని, అందుకే పండుగ పూట ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో దైవదర్శనం చేసుకునేలా రహదారులను క్లీన్ చేయించామని వివరించారు. ప్రజలు, భక్తులు మున్సిపాలిటీకి సహకరించి పండుగను వైభవంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 45 కోట్లతో మురిగినీటి శుద్ధి కేంద్రాలకు మంజూరు..

### - మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

జమ్మికుంట, జూన్ 18( ప్రజాజ్యోతి ): హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు రూ.45 కోట్ల వ్యయంతో మురిగినీటి శుద్ధీకరణ యంత్రాంగం (ఎస్‌టీపీ) మంజూరు చేయించడంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు కీలక పాత్ర పోషించారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, ఒడితల ప్రణవ్ చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఈ ప్రాజెక్టును కానుకగా అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు సాయిని రవి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొలుగూరి



సదయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఒగ్గు రమేష్, ఎగిత అశోక్, కుతాడి తిరుపతి, పాతకాల అనిల్, ముద్దమల్ల రవి, యాట్ల అశోక్, లింగంపల్లి లింగారావు, నాగమల్లి అశోక్, పొనగంటి రవీందర్, పొనగంటి మధు, పోతుల శ్రీనివాస్, పాత ప్రసాద్ రెడ్డి, రాజ్‌కుమార్, కమలాకర్, ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు ఎక్కడ?

### - రైతాంగాన్ని మోసం చేయొద్దు: సీపీఐ మండల కార్యదర్శి రత్నాకర్ గౌడ్

ఇల్లందకుంట, జూన్ 18(ప్రజాజ్యోతి): రైతు భరోసా నిధుల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సీపీఐ ఇల్లందకుంట మండల కార్యదర్శి మాదారపు రత్నాకర్ గౌడ్ డిమాండ్ చేశారు. రైతు భరోసా నిధులను దశలవారీగా విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం రైతులను మరోసారి మోసం చేసే ప్రయత్నమేనని గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు.వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కొనుగోలుకు నిధుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతు భరోసా నిధులు రైతులకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. గత రెండు దఫాలుగా నిధుల విడుదలలో జాప్యం జరిగిందని, ప్రస్తుతం కూడా స్పష్టమైన కాలపట్టిక ప్రకటించకుండా ప్రభుత్వం ప్రకటనలు చేయడం రైతాంగంలో అయోమయానికి దారితీస్తోందన్నారు.రైతు భరోసా పేరుతో హామీలు ఇవ్వడం కాకుండా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడమే ప్రభుత్వ బాధ్యత అని రత్నాకర్ గౌడ్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి అర్హులైన రైతులందరి



ఖాతాల్లో ఒకేసారి జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతులను మోసం చేసే దశలవారీ విధానాన్ని విరమించుకోవాలని, వ్యవసాయ అవసరాల కోసం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమైతే రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి రైతాంగానికి భరోసా కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**– బీజేపీ జాతీయ నాయకులు, అడ్వకేట్ కొమ్ము సాయిరాజ్ డిమాండ్**



ధర్మారం,జూన్18(ప్రజాజ్యోతి న్యూస్:ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కట్ట అశోక్ విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడి అనంతరం మృతి చెందిన ఘటన అత్యంత విషాదకరమని బీజేపీ జాతీయ నాయకులు, ప్రముఖ అడ్వకేట్ కొమ్ము సాయిరాజ్ పేర్కొన్నారు.ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని,బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని ఆరోపించారు.విద్యుత్ మరమ్మతు పనులు చేపట్టే సమయంలో పాటించాల్సిన భద్రతా నిబంధనలు సక్రమంగా అమలు చేయకపోవడం, సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయాడని అన్నారు.విద్యుత్ పనులు నిర్వహించే కార్మికుల భద్రత విషయంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉండగా, అలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం విచారకరమని పేర్కొన్నారు.ఈ ఘటనకు బాధ్యులైన లైన్ ఇన్‌స్పెక్టర్ ఆనందరావుతో పాటు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఘటనపై సమగ్ర విచారణ జరిపి,నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే మృతుడు కట్ట అశోక్ కుటుంబానికి ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయం ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. కుటుంబ పోషణ బాధ్యతను ప్రభుత్వం తీసు కుని అన్ని విధాలా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. చిన్న వయసులోనే కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి తక్షణ సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు శాఖాపరంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని,మరమ్మతు పనుల సమయంలో భద్రతా ప్రమాణాలను తప్పని సరిగా అమలు చేయాలని సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించి,కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఘటనకు కారకులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటం కొనసాగిస్తామని కొమ్ము సాయిరాజ్ స్పష్టం చేశారు.ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ను కలిసిన వెలిచాల రాజేందర్‌రావు

**-కరీంనగర్ టి టి డి ఆలయాన్ని అత్యంత దేదీప్యమానంగా ఆలయాన్ని నిర్మించండి.**
**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**
**- సానుకూలంగా స్పందించిన టీటీడీ ఛైర్మన్ బి.ఆర్ నాయుడు**



కరీంనగర్ టౌన్, జూన్ 18 (ప్రజాజ్యోతి ) తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడును కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్‌రావు బుధవారం సాయంత్రం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్ టీటీడీ ఆలయ నిర్మాణం.. అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. కరీంనగర్ నగరంలోని టీటీడీ ఆలయాన్ని భక్తులకు సౌకర్యవంతంగా నిర్మించేందుకు అవసరమైన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల విస్తరణ, భక్తుల అవసరాలకు అనుగుణంగా నిర్మాణం.. అదనపు సదుపాయాల కల్పన అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.అలాగే ఆలయ ప్రాంగణం అభివృద్ధి, పార్కింగ్ సదుపాయాల విస్తరణ, పరిశుభ్రత నిర్వహణ, తాగునీటి వసతి, భక్తులకు మెరుగైన దర్శన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ, ఆలయ పరిసరాల సుందరీకరణ వంటి అంశాలపై సానుకూలంగా చర్చ జరిగింది. కరీంనగర్ టీటీడీ ఆలయాన్ని ఉత్తర తెలంగాణ ప్రాంత భక్తులకు మరింత చేరువ చేసే విధంగా నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేయగా, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించినట్లు వెలిచాల రాజేందర్‌రావు తెలిపారు. ఆలయ నిర్మాణానికి టీటీడీ తరఫున ప్రత్యేక కృషి చొరవ చూపుతామని పేర్కొన్నారని చెప్పారు. భక్తులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో టీటీడీ యాజమాన్యం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ టీటీడీ ఆలయం ఆధ్యాత్మికతకు ప్రధాన పాత్ర పోషిస్తుందని, భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిర్మాణం చేపట్టేలా నిరంతరం తమ వంతు కృషి చేస్తామని వెలిచాల రాజేందర్‌రావు స్పష్టం చేశారు. కరీంనగర్లో టీటీడీ ఆలయ నిర్మాణానికిఅభివృద్ధికి సానుకూలంగా స్పందించిన బి.ఆర్ నాయుడుకి వెలిచాల రాజేంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటిపై నుంచి విద్యుత్ తీగలు.. ప్రమాద భయంతో ప్రజల ఆందోళన



జమ్మికుంట, జూన్18 ( ప్రజాజ్యోతి ) : జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు కొత్తపల్లిలో ఇంటిపై నుంచి విద్యుత్ తీగలు వెళ్లడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యుత్ తీగలను పక్కకు జరుపుతామని హామీ ఇచ్చి ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు.అలాగే గతంలో ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో విద్యుత్ స్తంభం వంగిపోయిందని, దీంతో తీగలు మరింత కిందికి వచ్చి ప్రమాదకరంగా మారాయని పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సురక్షితంగా మార్చడంతో పాటు వంగిన స్తంభాన్ని సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లికి బోనం సమర్పణ



ముత్తారం జూన్,18 (ప్రజా జ్యోతి) మండలంలోని ఓడేడు గ్రామంలో గురువారం రోజు ముదిరాజుల కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయంలో ఘనంగా బోనాల పండుగ జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సిరికొండ పక్కారావు పాల్గొన్నారు. గ్రామ ముదిరాజుల సంఘం అధ్యక్షులు కందుల నరేష్ బోనమెత్తుకొని గ్రామంలోని ముదిరాజులు కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించారు. గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకుని, ఆటపాటలు, డప్పు చప్పుళ్ల మధ్య సంబరాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామానికి సుఖశాంతులు, పాడిపంటలు ఆయురారో 1గ్యాలతో చల్లగా ఉండాలని, ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు ముదిరాజుల కులస్తులు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కందుల నరేష్, నరేడ్ల సదానందం, నరేడ్ల స్వామి,నరేడ్ల రమేష్, కార్యదర్శి కొండిల్ల ఉమేష్, ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, వార్డు సభ్యులు పూదరి స్వప్న మహేందర్ పొలవేణి రవళి శ్రవణ్, మాజీ ఉపసర్పంచ్ భాను, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ వెనుక బి జెపి హస్తం

## - టి ఆర్ ఎస్ అధ్యక్షురాలు కవిత



కరీంనగర్ టౌన్, జూన్ 18( ప్రజాజ్యోతి ) తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు--సాధన రౌండ్ టేబుల్ సమావేశం ముగింపు సందర్భంగా టీఆర్ఎస్ చీఫ్ కవిత బీజేపీ, పవన్ కళ్యాణ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణలో బీజేపీ నేరుగా బలపడలేక పవన్ కళ్యాణ్‌ను ముందుకు తెస్తోందని ఆరోపించారు. సినిమా నటులను రాజకీయ నాయకులుగా చూడవద్దని, వారి మాయలో యువత పడవద్దని సూచించారు.బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ సంస్కృతి, గ్రామదేవతల ఆరాధనకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకు నేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్-2లో కోటరీ రాజకీయాలు ఉండవని, మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని తెలిపారు. సమావేశంలో అమరవీరుల కుటుంబాలకు సాయం, ఉద్యమకారుల హక్కుల సాధన, జాలిగుట్టలో ఉద్యమకారులకు స్థలాల పంపిణీ, కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు తదితర ఆరు తీర్మానాలను ఆమోదించినట్లు వెల్లడించారు.

# ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలన పై మేధావులతో సదస్సు

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి




కరీంనగర్ టౌన్, జూన్ 18 (ప్రజాజ్యోతి ) ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈ నెల 21న కరీంనగర్లో "మేధావుల తో సదస్సును నిర్వహిస్తున్నట్టు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం రో జున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి ముఖ్య నేతలతో కలిసి మేధావుల సదస్సు ఆహ్వాన పత్రికను జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు.ప్రధాని మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా దేశంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, గ్లోబల్ స్థాయిలో భారతదేశం సాధి ంచిన ప్రగతిని విశ్లేషించడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ సదస్సుకు జిల్లాలోని విద్యావేత్తలు, వివిధ వృత్తులకు చెందిన నిపుణులు, మేధావులు పౌరసమాజ ప్రతినిధులను ఆహ్వా నిస్తున్నామన్నారు. . దేశ గమనాన్ని, భవిష్యత్తు ప్రణాళికలు, దేశ ఆర్థిక ప్రగతి, మౌలిక వసతుల కల్పన, డిజిటల్ ఇండియా , సామాజిక భద్రతా పథకాలపై మేధావులు తమ అభిప్రాయాలను సదస్సులో వ్యక్తం చేసే విధంగాఈ ప్రోగ్రాం జరుగుతుందన్నారు. జిల్లాలోని మేధావులు ,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్ర మానికి హాజరై , విజయవంతం చేయాలని గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ప్రోగ్రాంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి,రాష్ట్ర నాయకులు ఇను గోండనాగేశ్వర్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్ , పుప్పాల రఘు , అడిచర్ల రాజు , జగన్ రెడ్డి , ఆకుల రాజేందర్ , విమల్ , నరేష్ లతోపాటు కార్పొరేటర్ బండ రమణారెడ్డి పాల్గొన్నారు.

# చిన్నారులతో అక్షరాలు దిద్దించిన సర్పంచ్ శ్రావణి

## - పత్తిపాక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



ధర్మారం,జూన్ 18(ప్రజా జ్యోతి న్యూస్):పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా ముందుగా సరస్వతీ దేవి పూజ నిర్వహి ంచి,అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ మారం ాల శ్రావణి హరీష్ మాట్లాడుతూ, గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, నాణ్యమైన విద్యను అందిపుచ్చుకునేలా సహకరించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలని సూచి ంచారు.అర్చకుల సమక్షంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహి ంచగా, పెద్దలు చిన్నారులను ఆశీర్వదించారు.అనంతరం సర్పం చ్,వార్డు సభ్యులు విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉపాధ్యాయులు శారద, సునిల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, సీఆర్పీ ప్రేమ్ సాగర్, వార్డు సభ్యులు ఎదుల్ల అంజయ్య,గాజుల మునిందర్, రేషవేణి మహేష్, జిల్లాల కాంతారాజు, జోగుల లక్ష్మి-కొమురయ్య, అంగన్వాడీ టీచర్లు వినోద, వరలక్ష్మి, పురోహితులు వర్షిత్ శర్మ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్తంభించిన మండల రెవెన్యూ వ్యవస్థ..!

- నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు
- మూడు నెలలుగా ఖాళీగా ఉన్న డిప్యూటీ తహసిల్దార్ పోస్ట్
- తహసిల్దార్ రమేష్ పై వెంటనే విచారణ జరపాలని బిఆర్ఎస్ నాయకులుడిమాండ్..



చిగురు మామిడి/జూన్ 18, ప్రజా జ్యోతి చిగురుమామిడి రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్,డిప్యూటీ తహసిల్దార్ లేకపోవడంతో రిజిస్ట్రేషన్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, మరియు ఇతర కార్యకలాపాలు స్తంభించి పోవడంతో మండల ప్రజలు మండుటెండల్లో కార్యాలయం చుట్టూ తిరుగుతూ తీవ్ర ,20 తేదీ నుండి ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ఉన్నందున కుల, ఆదాయ ధ్రువీకరణ, పత్రాల కోసం విద్యార్థులు,ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు ఉన్నారో లేరో చెప్పే నాధుడే లేడని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో చిగురుమామిడి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రెవిన్యూ కార్యాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలను,పలు అవసరాల నిమిత్తం రెవెన్యూ కార్యాలయానికి వచ్చి దీనంగా చూస్తున్న ప్రజలను చూసి అవాక్కయ్యారు. అనంతరం విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తహసీల్దార్ లేక వ రిజిస్ట్రేషన్లు,నిలిచి పోయా యని,3నెలలుగా డిప్యూటీ తహసిల్దార్ లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని,రెవిన్యూ కార్యాలయాన్ని పట్టించుకునే నాధుడే లేడా అని వారు ప్రశ్నించారు.ఇటీవల బదిలీ అయిన తాహసిల్దార్ ముద్దసాని రమేష్ అవినీతి,అక్రమాలు చేశారని రెవెన్యూ కార్యాల యం ముందు సంబరాలు చేసుకోవడం,పలు పత్రికల్లో తహసిల్దార్ పై పలుమార్లు అవినీతి ఆరోపణలు వచ్చిన పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు.తాహసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో జరిగిన అవినీతి కార్యక్రమాలపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.కొత్త తహసిల్దార్ ఇప్పటివరకు బాధ్యతలు తీసుకోలేదని,వెంటనే విధులలో చేరి ప్రజలకు సేవలు అందించేలా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను,జిల్లా కలెక్టర్ ను వారు కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమాన్ల సత్యనారాయణ,మాజీమండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి,ఎండీ సర్వర్ పాషా,కూతురు శరబద్దన్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేసిన సీతార హాస్పిటల్ యాజమాన్యం

ధర్మారం,జూన్18(ప్రజాజ్యోతి న్యూస్):పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సీతార హాస్పిటల్,కరీంనగర్ యాజ మాన్యం ప్రతిరోజూ మధ్యాహ్నం మజ్జిగను పంపిణీ చేస్తోంది. వా తావరణం చల్లబడే వరకు ఈ సేవలను కొనసాగించనున్నట్లు హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం పాఠశాలలోని విద్యార్థులందరికీ మజ్జిగను పంపిణీ చేశారు. విద్యా ర్థుల దాహార్తిని తీర్చేందుకు, ఎండల ప్రభావం నుంచి ఉపశమనం కలిగించేందుకు ముందుకు వచ్చిన సీతార హాస్పిటల్ యాజ మా న్యానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారదా, సునీల్, మాజీ ఉపసర్పంచ్ కల్లెం జలపతి రెడ్డి, సీతార హాస్పిటల్ యాజ



మాన్యం డాక్టర్ జాదవ్ రాజ్‌కుమార్, మహిపాల్ రెడ్డి, ఉదయ్, రమేష్‌తో పాటు యువశక్తి యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. వి ద్యార్థుల ఆరోగ్యం పట్ల సామాజిక బాధ్యతతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు.

# ఆకస్మిక తనిఖీలు

## నకిలీ విత్తనాలు, బిల్లుల్లేని విక్రయాలపై కఠిన చర్యలు

## సీఐ బొల్లం రమేష్, మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్



**చిగురుమామిడి/జూన్ 18, ప్రజా జ్యోతి** వర్షాకాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా మండల కేంద్రంలోని ఆగ్రోస్‌తో పాటు ప్రైవేట్ విత్తన దుకాణాల్లో అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.వ్యవసాయ కమిషనర్, జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు స్థానిక సీఐ రమేష్, మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్‌రెడ్డి, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్‌లు తనిఖీల్లో పాల్గొన్నారు.దుకాణాల్లో ఉన్న ఎరువులు, విత్తనాల నిల్వలు, ధరల పట్టికలు, స్టాక్ రిజిస్టర్లు, ఇతర రికార్డులను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్, ఏఓ పున్నం చందర్‌రెడ్డి మాట్లాడుతూ.. లాభాపేక్షతో రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే సహించబోమని హెచ్చరించారు. ప్రతి దుకాణదారుడు స్టాక్ రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించడంతో పాటు నిల్వల వివరాలను రైతులకు కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు.విత్తన ప్యాకెట్లు, ఎరువుల బస్తాల విక్రయాలకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని, బిల్లుల్లేని విక్రయాలు జరిపితే దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులను ఇతర అవసరాలకు అక్రమంగా మళ్లించడం, కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రమేష్, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ హెచ్చరించారు.వానకాలం సాగు సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏఓ పున్నం చందర్‌రెడ్డి తెలిపారు. మండలానికి అవసరమైన యూరియా, డీఏపీతో పాటు ఇతర ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని,రైతులు గుర్తింపు పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేసి, రసీదులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు.

# అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

...పెండింగ్ బిల్లులపై సమగ్ర నివేదిక సమర్పించాలి

..అభివృద్ధి పనుల్లో ఉన్న క్రిటికల్ గ్యాప్స్‌ను గుర్తించి వెంటనే పూర్తి చేయాలి

...వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్-18 ప్రజా జ్యోతి;** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఎంఐడీసీ, ఇరిగేషన్ శాఖల అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులపై శాఖల వారీగా సమగ్ర నివేదిక సిద్ధం చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి కావడంతో పాటు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు.అభివృద్ధి పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో అవసరమైన కొత్త ప్రతిపాదనలు ఏమైనా ఉంటే రూపొందించి సమర్పించాలని సూచించారు. ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉండే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.పనుల అమలులో ఎక్కడైనా క్రిటికల్ గ్యాప్స్ ఉన్నట్లయితే వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల పరిధిలో జిల్లాలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఏమైనా ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని, ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించే దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో , ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, ఆర్ అండ్ బి ఈఈ భావ్‌సింగ్,కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణి....

ఎల్లారెడ్డిపేట జూన్ 18 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలో ని రాచర్ల గొల్లపెల్లి అంబేద్కర్ నగర్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు వేసవికాలం ఎండ తీవ్రత ఉండడంతో సామాజిక సంఘ సేవకులు డాక్టర్ కొండ ఆంజనేయులు గౌడ్ పిల్లలకు ఉచితంగా వాటర్ బాటిల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు



# జాతీయ స్థాయి సీసీఆర్‌టీ సాంస్కృతిక స్కాలర్‌షిప్‌కు పారమిత పాఠశాల విద్యార్థి ఎంపిక



**కరీంనగర్ బ్యూరో,జూన్ 18( ప్రజాజ్యోతి** కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సీసీఆర్‌టీ) నిర్వహించిన ప్రతిష్టాత్మక కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్ 2025-26కు కరీంనగర్‌లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల 8వ తరగతి విద్యార్థి కిట్ల చరణ్ ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ రష్మిత తెలిపారు.దక్షిణ భారతదేశం మొత్తం మీద కేవలం నలుగురు విద్యార్థులు మాత్రమే ఈ జాతీయ స్థాయి స్కాలర్‌షిప్‌కు ఎంపిక కాగా, తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక విద్యార్థిగా కిట్ల చరణ్ విశేష ప్రతిభ కనబరిచాడు. ఈ ఎంపికతో పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి గౌరవం తీసుకువచ్చాడని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

**డిగ్రీ పూర్తయ్యే వరకు స్కాలర్‌షిప్**

ఈ స్కాలర్‌షిప్‌లో భాగంగా చరణ్‌కు అతని గ్రాడ్యుయేషన్ పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత విద్యాసంవత్సరానికి గాను విద్యార్థి చరణ్‌కు రూ.3,500, అతనికి శిక్షణ అందించిన సంగీత ఉపాధ్యాయునికి రూ.9,000 చొప్పున మొత్తం రూ.12,500 మంజూరుకానున్నట్లు తెలిపారు. ఈ మొత్తం ప్రతి సంవత్సరం పెరుగుతుందని పేర్కొన్నారు.విద్యార్థికి అభినందనలుజాతీయ స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన కిట్ల చరణ్‌ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, వినోద్ రావు, వి.యు.ఎమ్. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత, సంగీత ఉపాధ్యాయుడు జితుమణి శర్మలు అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# భానుడి భగభగ. విద్యార్థుల వెలవెల .బడికి పోయేది ఎట్లా.



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 18 (ప్రజా జ్యోతి)**కాల్వ శ్రీరాంపూర్ మండ లంలో. రోజురోజుకీ భాను డు తీవ్ర రూపం దాల్చడంతో వి ద్యార్థులు బడికి వెళ్లేందుకు. ఉపా ధ్యా యు లు బడులను నడప దానికి జంకుతున్నారు. ఈ నెల 12 నుండి పాఠశాలలను నడిపించాలని గతంలో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎండ తీవ్రత తగ్గకపోవడంతో 15 వరకు పొడిగించింది .అయినప్పటికీ ఆకాశం మబ్బులు రాక తీవ్రంగా ఎండలు మండి కొట్టడంతో విద్యార్థులు బడికి వెళ్లేందుకు జంకుతున్నారు ఉపా ధ్యాయులు విద్యార్థులకు వెళ్లి పాఠశాలలకు రావాలని పిలిచిన. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం వర్షాలు కురిసి వాతావరణం చల్లబడేదాకా బడికి పంపించేది లేదని తల్లిదండ్రులు ఉపా ధ్యాయులతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితో విద్యార్థులతో కళకళలాడవలసిన పాఠశాలలు బోసిపోతున్నాయి. వర్షాలు కురిసి వాతావరణం చల్లబడేదాకా పాఠశాలలను నిలిపివేస్తే బాగు ంటుందని విద్యార్థులు. వారి తల్లిదండ్రులు. ఉపాధ్యాయులు. ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



చొప్పదండి, జూన్ 18 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మండల కేంద్రానికి చెందిన మర్రిమడ్ల రమేష్-సౌమ్య కుమారుడు నితీష్ వర్ధన్ (వయసు 6సంవత్సరాలు) గత కొన్నిరోజుల క్రిందట వడదెబ్బ తగిలి మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న సామాజిక వేత్త తూడి లచ్చయ్య వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి రు. 10,000 ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో చొప్పదండి 13 వార్డు కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్, మం ద లవ్ కుమార్ కిట్టు, రాకేష్ , రవి పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ దేవత నల్ల పోచమ్మకు బోనం సమర్పణ



రాయికల్, జూన్ 18 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ దేవత శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు. గ్రామ ప్రజల సుఖశాంతులు, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామ సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు ఐకమత్యానికి ప్రతీకగా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్ యూనియన్ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కర్ర సాయం ఇంకెన్నాళ్లు,వేలాడుతున్న తీగలు,

### కరెంటు పోల్ ఏర్పాటు చేయాలని కోరుతున్న రైతు,



ఎండపల్లి, జూన్ 18,ప్రజా జ్యోతి పంట పొలాల్లో కర్రలే కరెంటు స్తంభాలయ్యా యి.తీగలు వేలాడుతున్నాయి.ఏ క్షణంలో ఎటు వైపు నుంచి ముప్పు పొంచి ఉందో తెలియదు.చివరకు రైతన్నలు బిక్కుబిక్కుమంటూ వ్యవసాయం చేయాల్సిన పరిస్థితులు నెలకొ న్నా యి,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో మాదాసు బాపయ్య తన వ్యవసాయ పొలంలో గత కొన్ని సం వత్సరాల నుండి విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయి.దీనితో కర్రనే విద్యుత్ స్తంభంగా ఉపయోగిస్తున్నారు,దీంతో వ్యవసాయ పనులు ప్రారంభించే సమయంలో రైతులు దుక్కులు దున్నడానికి భయ పడుతున్నారు. విద్యుత్తు శాఖ అధికారులకు పలుమార్లు విన్నవిం చినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు, అకాల వర్షాలు ఈదురుగాల్లకు ఈ కర్ర పడిపోతే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, ఎలాంటి ప్రమాదాలు జరగకముందే కర్రను తొలగించి విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని రైతు కోరుతున్నారు,

# బొంపల్లి గ్రామంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

### - ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్



పెద్దపల్లి ప్రతినిధి జూన్ 18 ప్రజాజ్యోతి; ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సర్వేలో భాగంగా బొంపల్లి గ్రామంలో గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేను గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే బొంపల్లి లో సర్వే చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలను,గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన,అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు.తొలి విడతలో కుటుంబ యజమాని పేరు,సభ్యులు వారి విద్యా అర్హతల గురించి,చదువు మానేసిన,ఉన్నత చదువులు,వృత్తివిద్య కోర్సులు,ఉద్యోగం,స్వయం ఉపాధి,వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో,ఎన్ని గంటలు పని చేశారో,ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలు , మరియు ఆన్లైన్ ఆర్డర్స్ ,ప్లాట్ఫారం వర్కర్స్, గిగ్గ వర్కర్స్ జొమాటో, స్విగ్గి , రాపిడో ,ఓలా , ఉబర్ వంటి ఆన్లైన్ ఆర్డర్స్ లోలి పనిచేసేటువంటి వ్యక్తుల యొక్క విషయాలను నమోదు చేసుకుంటామని తెలిపారు. కేంద్ర గణాక శాఖ నిర్వహిస్తున్న సర్వేలు నిరంతర ప్రక్రియ , కావున ప్రజలు అందరూ గణాంక శాఖ అధికారులకు సహకరించాలి ,ఈ కార్యక్రమంలో బొంపల్లి గ్రామ సర్పంచ్ దాడి మౌనిక సంపత్ యాదవ్ ఉప సర్పంచ్ పంబాల రాజు మరియు లివార్డు సభ్యులు అంగన్వాడి టీచర్ కడారి కనక లక్ష్మి గ్రామ ఏఎన్ఎం నగూరి రాజేశ్వరి ఆశ వర్కర్ సంటి లలిత గ్రామపంచాయతీ సిబ్బంది సంటి శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు .

# మంగళపల్లిలో కెమెరాలు ఏర్పాటు



చొప్పదండి ,జూన్ 18 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం మంగలపల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఇతర దాతల సహాయంతో గ్రామ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 10 కమ్యూనిటీ సీసీ కెమెరాల ను ఎస్సై నరేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ రెడ్డి మట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ఎటువంటి దొంగతనాలు జరగకుండా, ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉపయోగపడతాయని అన్నారు. దొంగతనాలు జరిగిన వెంటనే గుర్తించడానికి సి సి కెమెరాలు ఉపయోగపడతాయని, ఒక సి సి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని చెప్పారు. చొప్పదండి మండలం లోని ప్రతి గ్రామంలో మంగళపల్లి గ్రామంలాగా సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలు ముందుకు రావాలని సూచించారు.మంగళపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యటానికి సహకరించిన సర్పంచ్ పెద్దెల్లి శారద-సురేష్ , ఉప సర్పంచ్ ఎవన్ రెడ్డి లను ఇతర దాతలను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ , ఏఎస్ఐ పసియుద్దీన్ ,వార్డ్ సభ్యులు, కార్యవర్గ సిబ్బంధి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

### - డీఈవో ప్రశాంత్ రెడ్డి

చిగురుమామిడి/జూన్ 18, ప్రజా జ్యోతి చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను గురువారం జిల్లా విద్యాధికారి ప్రశాంత్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాలలో 92 మంది విద్యార్థులు ఉండగా,కేవలం 58 మంది విద్యార్థులు హాజరు కాగా,పాఠశాల విద్యార్థుల హాజరు శాతం పెంచాలని పాఠశాల హెచ్ ఎం, ఎంఈఓ కి సూచించారు. అనంతరం తరగతి గదు లను పరిశీలించి, ఫ్యాన్లకు, ట్యూబ్లైట్లకు ఉన్న దుమ్ముధు లిని,ఎప్ప టికప్పుడు శుభ్రపరచాలని, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు. వంటగదిలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడం జరిగిందని, పదవ తరగతి గదిలో విద్యార్థులతో వారు మాట్లాడారు. విద్యార్థులు విద్యపై దృష్టి సారించి, విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలని,100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. మీరు వెంట ఎంఈఓ జయప్రద తదితరులు ఉన్నారు.



## కార్పొరేట్ వద్దు.. సర్కారు బడే ముద్దు: నర్సింహులపల్లి సర్పంచ్ సృజన సుషిన్



**బీర్‌పూర్, జూన్ 18 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మరియు సమాజంలో మార్పు తెచ్చేందుకు ప్రజాప్రతినిధులు ముందుండాలని బీర్ పూర్ మండలంలోని నర్సింహులపల్లి గ్రామ సర్పంచ్ సృజన సుషిన్ నిరూపించారు. తమ కూతురు వినూత్నను నర్సింహులపల్లిలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించి ఆమె నియోజకవర్గంలోనే ఒక గొప్ప ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా సర్పంచ్ సృజన సుషిన్ మాటాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో వివిధ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులను కల్పిస్తోందని కొనియాడారు. ప్రభుత్వ విద్యపై నమ్మకంతోనే తమ కూతురిని ఇక్కడ చేర్పించామని, దీని ద్వారా మిగతా తల్లిదండ్రుల్లో కూడా అవగాహన పెరిగి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు గణనీయంగా పెరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.సర్పంచ్ చూపిన చొరవతో స్ఫూర్తి పొంది, ఈ విద్యా సంవత్సరంలో తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివిస్తామంటూ పలువురు తల్లిదండ్రులు ముందుకు వచ్చారు. కాగా, గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం సమక్షంలో వినూత్నతో పాటు సుమారు 16 మంది విద్యార్థులు నూతనంగా పాఠశాలలో ప్రవేశాలు పొందారు. ఒకే రోజు ఇంతమంది విద్యార్థులు సర్కారు బడిలో చేరడం పట్ల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ దంపతులకు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**జగిత్యాలరూరల్,జూన్18 (ప్రజా జ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గంగారెడ్డి హాజరై, విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, అన్ని వసతులను కల్పిస్తోందని తెలిపారు. విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా ప్రమాణాలను తల్లిదండ్రులు గమనించి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీ వర్ధన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో బంధు ప్రీతి ?,



### – ఫోటోలకే హాజరు.పనులకి డుమ్మా.?

**ఎండపల్లి జూన్ 18, ప్రజాజ్యోతి,**మండలంలోని కొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం అమలు పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పని చేయకుండా కేవలం ఉద యం, మధ్యాహ్నం ,ఫోటోలు దిగి హాజరు నమోదు చేసుకొని ప్రభ ం త్వ డబ్బులు దోచుకుంటున్నారన్న విమర్శలు వినిపిసు న్నాయి.పనికి వెళ్లిన కొంత మంది ఉపాధి హామీ కూలీలు ఉదయం ఫోటో దిగిన వెంటనే ఇంటికి వెళ్లిపోతూ వారి సొంత పనులు చేసుకుని మధ్యాహ్నం మళ్లీ ఫోటో కోసం మాత్రమే హాజరవుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఉదయం వెళ్లిపోయిన కూలీలకు,కూలీల్లో వారి బంధువులకు మధ్యాహ్నం ఫోటో కోసం ఫోన్లు చేసి పిలిపిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి ,.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న, అవినీతిని,అలాగే పనిచేయకుండా ప్రభుత్వ సొమ్ము దోచుకుంటున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామి పనుల పై క్షేత్ర పర్యవేక్షణ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చిన్నారుల విద్యకు తొలి అడుగు.. తాండ్రియల్ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ ప్రారంభం

### – తాండ్రియల్ పాఠశాలను అభినందించిన డీఈఓ



**కథలాపూర్, జూన్ 18:** తాండ్రియల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించి చిన్నారులకు ప్రత్యేక స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము పాఠశాలను సందర్శించారు. ప్రీ-ప్రైమరీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన తరగతి గదులు, ఆటల ద్వారా బోధన, పాటలు, కథలు, సృజనాత్మక అభ్యాస కార్యక్రమాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులు ఆనందంగా నేర్చుకునేలా ఉపాధ్యాయులు తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థి తొలి అడుగు ముద్రను నమోదు చేసి భద్రపరచడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తన కుమార్తెను అదే పాఠశాలలో చేర్పించిన ప్రధానోపాధ్యాయుడు గుండు విజయ్ కుమార్‌ను డీఈఓ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ప్రీ-ప్రైమరీ స్థాయిలో నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని డీఈఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పామాయిల్ పంట చేతికి వచ్చింది రైతు హర్షం వ్యక్తం



**(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూన్ 18)** కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామానికి చెందిన చందా రమేష్ అనే రైతు ప్రధమంగా 5 ఎకరాల్లో పామాయిల్ తోట సాగు చేశాడు. ఈరోజు మొదటి పంట కోతకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నర్సారెడ్డి, ఉప సర్పంచ్ జానా వెంకటేష్, రైతులు సరికెళ్ల సోము, జానా శ్రీను, రాజలింగం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.